ఆకాశవాణి, హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ : 11.07.2024 సమయం : 1810 గంటలు

ముఖ్యాంశాలు

1. 2024-25 కేంద్ర బడ్జెట్ పై సలహాలు తీసుకోవడానికి నీతి ఆయోగ్ లో ప్రముఖ ఆర్థికవేత్తలతో ప్రధానమంత్రి నరేంద్రమోది ఈ సాయంత్రం సమావేశం నిర్వహిస్తున్నారు.
2. రైతుల అభిప్రాయాల ఆధారంగా రైతు భరోసా పథకంపై ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు.
3. కేంద్ర మంత్రి గా హైదరాబాద్ కోసం కిషన్ రెడ్డి ఏమి చేసారో చెప్పాలని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రశ్నించారు.
4. ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా కుటుంబ నియంత్రణకు సంబంధించి రూపొందించిన “సుగం మోడల్” ను కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి జె.పి.నడ్డా ఢిల్లీలో ఈరోజు ఆవిష్కరించారు.

BUDGET

2024 – 25 కేంద్ర బడ్జెట్ పై ప్రధానమంత్రి నరేంద్రమోది – ఢిల్లీలోని నీతి ఆయోగ్ లో ప్రముఖ ఆర్థికవేత్తలతో సమావేశం జరుపుతున్నారు. బడ్జెట్ పై వారి సలహాలు, అభిప్రాయాలు తెలుసుకుంటున్నారు. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, నీతి ఆయోగ్ ఉపాధ్యక్షులు సుమన్ బేరీ, ప్రధానమంత్రి కార్యాలయ ముఖ్య కార్యదర్శి పి.కె.మిశ్రా, అగ్రశ్రేణికి చెందిన ఆర్థికవేత్తలు, నిపుణులు ఈ సమావేశంలో పాల్గొంటున్నారు. ఈ నెల 22న పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు ప్రారంభం కానున్నాయి. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ 23న లోక్ సభలో బడ్జెట్ ప్రవేశపెడతారు. నరేంద్రమోది ప్రభుత్వం మూడవ సారి అధికారం చేపట్టిన తరువాత బడ్జెట్ ప్రవేశపెట్టడం ఇదే మొదటిసారి.

NSD

BHATTI

రైతుల అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని, ప్రజల అభిప్రాయాలు తెలుసుకొని రైతు భరోసా పథకం అమలు చేస్తామని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క అన్నారు. రైతు భరోసా పథకంపై రాష్ట్ర మంత్రి వర్గ ఉప సంఘం ఆదిలాబాద్ జిల్లా ఊట్నూర్ కొమురంభీం కాంప్లెక్స్ సమావేశమందిరంలో రైతులతో సమావేశం నిర్వహించి అభిప్రాయాలు తెలుసుకున్నారు. ప్రజల ఆలోచనలు అభిప్రాయాల మేరకు రైతు భరోసా అమలు చేసి తీరుతామని అన్నారు. రెవిన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ… రైతు భరోసా గురించి ప్రజల అభిప్రాయాలను సేకరిస్తున్నామని, శాసనసభలో దీనిపై చర్చించి, తుది నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ… తుమ్మిడిహట్టి వద్ద ప్రాణహిత-చేవెళ్ళ ప్రాజెక్టు నిర్మించాలని ప్రభుత్వం

సంకల్పిస్తున్నదని తెలిపారు. మంత్రులు శ్రీధర్ బాబు, సీతక్క, ఎంపి జి.నగేశ్, శాసనసభ్యులు ఇతర అధికారులు, రైతులు పాల్గొన్నారు.

పిటిసి అదిలాబాద్

PONNAM

రాజకీయ ప్రయోజనాలను ఆశించి హైదరాబాద్ ప్రతిష్టను దెబ్బతీసే విధంగా వ్యాఖ్యలు చేయడం మానుకోవాలని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డిని కోరారు. హైదరాబాద్ లో ప్రస్తుత మౌలిక సదుపాయాల పరిస్థితికి కారణం బిజెపి, మిత్రపక్షం బి.ఆర్.ఎస్ పార్టీయేనని ఆరోపించారు. హైదరాబాద్ నగర పరిస్థితిపై కేంద్రమంత్రి చేసిన విమర్శలకు స్పందిస్తూ... పదేళ్ల కాలంలో పార్లమెంట్ సభ్యుడిగా వున్నకిషన్ రెడ్డి ఏమీ చేయకపోగా, హైదరాబాద్ ప్రతిష్టను దెబ్బతీస్తున్నారని ప్రభాకర్ విమర్శించారు. కేంద్ర మంత్రిగా గత పదేళ్లలో హైదరాబాద్ కు చేసిందేమిటని ప్రశ్నించారు. పర్యాటక శాఖ మంత్రిగా ఒక రూపాయిగానీ, ఒక ప్రాజెక్టుగానీ తేలేదని, కేంద్రం నుంచి స్మార్ట్ సిటీ ప్రాజెక్టు తీసుకురావడంలో కూడా విఫలమయ్యారని ఆరోపించారు.

SDP

మెదక్ జిల్లా

మెదక్ జిల్లా కొల్చారం మండలం రైతు వేదికలో ఆయిల్ ఫామ్ సాగుపై ఈ రోజు వ్యవసాయ, ఉద్యానవన శాఖ అధికారులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ వ్యవసాయాన్ని లాభసాటిగా చేస్తూ రైతుల జీవన ప్రమాణాలను మెరుగుపరిచేందుకు అధికారులు అవగాహన కల్పించాలన్నారు. ఉత్పత్తి ఖర్చు తగ్గించి వ్యవసాయ రాబడిని పెంచాలని రైతులను కోరారు.

పిటిసి మెదక్

SC-NEET

నీట్ యుజి కేసుపై విచారణను సుప్రీంకోర్టు ఈనెల 18కి వాయిదా వేసింది. కేంద్ర ప్రభుత్వం జాతీయ పరీక్షా సంస్థ దాఖలు చేసిన ప్రమాణ పత్రాలకు సంబంధిత పక్షాల స్పందనను సమర్పించేందుకు వీలుగా విచారణ వాయిదా వేస్తున్నట్లు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డి.వై.చంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనం తెలిపింది. వివాదాస్పదమైన నీట్ వైద్య కోర్సు ప్రవేశ పరీక్షకు సంబంధించి దాఖలైన పలు అభ్యర్థనలను అత్యున్నత న్యాయస్థానం ఈరోజు విచారించవలసి వుండింది. కాగా, కొందరు విద్యార్థులు ఈరోజు ఢిల్లీలో కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రదాన్ ను కలుసుకున్నారు. పరీక్ష జరిగిన తీరు, తమకు ఎదురైన ఇబ్బందులను మంత్రికి వివరించారు.

NSD

మెగా పవర్ లూమ్

రాజన్న సిరిసిల్ల జిల్లా లో మెగా పవర్ లూమ్ క్లస్టర్ ఏర్పాటు చేసేందుకు కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కృషి చేయాలని భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు, సిరిసిల్ల శాసనసభ్యుడు ఎమ్మెల్యే కె.తారక రామారావు కోరారు. కేంద్రంలో బిజెపి సారధ్యంలోని ప్రభుత్వమే అధికారంలో ఉన్నందున ప్రధాన మంత్రి నరేంద్ర మోదిని ఒప్పించి సిరిసిల్లాకు మెగా పవర్ లూమ్ క్లస్టర్ ను తీసుకొచ్చే బాధ్యత తీసుకోవాలన్నారు. గత పదేళ్లుగా కేంద్రంలో బీజేపీ అధికారంలో ఉన్నా, బండి సంజయ్ ఈ ప్రాంత ఎంపీగా ఐదేళ్ల ఉన్నా ...నేతన్నలకు ప్రతిసారి నిరాశాసే ఎదురైందన్నారు.

పిటిసి రాజన్న సిరిసిల్ల

KISHAN

అమ్మ పేరుతో ఒక మొక్క నాటండి – అని ప్రధానమంత్రి నరేంద్రమోది ఇచ్చిన పిలుపు మేరకు కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి ఈరోజు హైదరాబాద్ లోని బిజెపి రాష్ట్ర శాఖ

కార్యాలయ ప్రాంగణంలో మొక్కను నాటారు. మొక్కను నాటి, పసిబిడ్డలా సంరక్షించాలని కిషన్ రెడ్డి ఈ సందర్భంగా తెలంగాణాలోని ప్రజలు, ప్రముఖ వ్యక్తులు, పారిశ్రామికవేత్తలను కోరారు.

NSD

ఎన్వీఎస్.ఎస్. ప్రభాకర్

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పార్టీ పిరాయింపులను ప్రోత్సహిస్తున్నారని  బీజేపీ నేత ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ ఆరోపించారు. హైదరాబాద్ లో బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. బీఆర్ఎస్ జాతీయ పార్టీ అని చెప్పుకుని బి.ఆర్.ఎస్ గత ఎన్నికల్లో పరాజయం పాలయిందని అన్నారు. ప్రజాభిప్రాయం పేరుతో రైతు భరోసా పథకం అమలును ఆలస్యం చేస్తున్నారని తెలిపారు.

పిటిసి హైదరాబాద్

NADDA – DAY

ఈరోజు ప్రపంచ జనాభా దినోత్సవం జరుపుకుంటున్నారు. జనాభా పెరుగుదల వల్ల ఎదురయ్యే సవాళ్లను, అవకాశాలను గురించి చర్చించేందుకు ప్రతి సంవత్సరం జులై 11న పలు కార్యక్రమాలను నిర్వహిస్తారు. జనాభా సమస్యలను పరిష్కరిస్తూ... సుస్థిరమైన భవిష్యత్ దిశగా ముందుకు సాగేందుకు ఈ దినం లక్ష్య నిర్దేశం చేస్తుంది. కేంద్ర ఆరోగ్య  శాఖ మంత్రి జె.పి.నడ్డా ఈ సందర్భంగా కొత్త ఢిల్లీలో కుటుంబ నియంత్రణ కోసం రూపొందించిన సుగం మోడల్ ను ఆవిష్కరించారు. మాతా, శిశు ఆరోగ్యం కోసం పాటించవలసిన అంశాలను ఈ మోడల్ లో పొందుపరిచారు. వివిధ రాష్ట్రాలకు చెందిన వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ

శాఖలతో నిర్వహించిన దృశ్య మాద్యమ సమావేశంలో నడ్డా మాట్లాడుతూ... మన దేశంలో కుటుంబ సంక్షేమం విషయంలో గతం, వర్తమానం, భవిష్యత్ గురించి ఆలోచించడానికి ప్రపంచ జనాభా దినోత్సవం దోహద పడుతుందని తెలిపారు.

NSD

ప్రపంచ జనాభా దినోత్సవం

ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా మహబూబాబాద్ లో జిల్లా ఏరియా ఆసుపత్రి నుండి ఎమ్మార్వో ఆఫీస్ వరకు ర్యాలీ నిర్వహించారు. అధిక జనాభాతో  అభివృద్ధికి ఆటంకం కలుగుతుందని..... చింతలేని చిన్న కుటుంబమే మేలు అని జిల్లా అడిషనల్ కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో అన్నారు. జిల్లా వైద్యాధికారి కళావతి, వైద్యులు, ఆశా వర్కర్లు, బాలికలు ర్యాలీలో పాల్గొన్నారు.

జనగామ జిల్లాలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో జిల్లా వైద్య శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కుటుంబ నియంత్రణ పద్ధతులను స్వచ్ఛందంగా పాటించి జనాభా పెరగకుండా ప్రజలు సహకరించాలన్నారు.

జనాభా పెరుగుదలను అరికట్టడంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని కొమరం భీం అసిఫాబాద్ జిల్లా వైద్యాధికారి తుకారం బట్ తెలిపారు. ప్రపంచ జనాభా దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా కేంద్రంలో ర్యాలీ నిర్వహించారు.

పిటిసి మహబూబాబాద్, జనగామ, అసిఫాబాద్

PHONETAPPING

ఫోన్ ట్యాపింగ్ కేసులో తనపై వచ్చిన ఆరోపణల్ని కేసులో ప్రధాన నిందితుడు, స్పెషల్ ఇంటెలిజెన్స్ బ్రాంచ్ మాజీ అధిపతి టి.ప్రభాకర్ రావు ఖండించారు. అమెరికాలో వున్న ప్రభాకర్ రావు - విచారణాధికారికి పంపిన లేఖలో ఆరోగ్య సమస్యల వల్ల తప్పనిసరై మన దేశం రావడం వాయిదా పడుతోందని తెలిపారు. దర్యాప్తులో తాను పూర్తిగా సహకరిస్తానని, సాధ్యమైనంత తొందరలో కోలుకొని తిరిగి వచ్చి వ్యక్తిగతంగా అన్ని ప్రశ్నలకు సమాధానాలిస్తానని అన్నారు. చట్ట ప్రకారం నిష్పాక్షిక దర్యాప్తు జరపాలని విచారణాధికారిని కోరారు.

DESK

భద్రాద్రి కొత్తగూడెం – సంపూర్ణత అభియాన్

సంపూర్ణత అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఈ రోజు కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమ శాఖ జాయింట్ డైరెక్టర్ యోగిత రానా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో పర్యటించారు. అంగన్వాడి సెంటర్లు, సబ్ సెంటర్లు, చెక్ డ్యాములు పరిశీలించి అధికారులకు అవసరమైన సూచనలు చేశారు. వేపలగడ్డ గ్రామంలోని సింగభూపాలెం చెక్ డ్యామ్ ను పరిశీలించి, నీటి పారుదల సౌకర్యం గురించి అక్కడి రైతులతో మాట్లాడారు.

పిటిసి భద్రాద్రి కొత్తగూడెం

వనమహోత్సవం - నల్లగొండ

ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా మొక్కలు నాటాలని రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. వనమహోత్సవ కార్యక్రమంలో భాగంగా నల్గొండ జిల్లా

తిప్పర్తిలో జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో మంత్రి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మీడియా తో మాట్లాడుతూ... కాలుష్యాన్ని అరికట్టడంతో పాటు, వర్షాలు అధికంగా కురిసేందుకు మొక్కలు దోహదం చేస్తాయని, అడవులు ఎక్కువగా ఉన్నచోటనే వర్షాలు ఎక్కువగా వచ్చే అవకాశం ఉందని అన్నారు.

పిటిసి నల్లగొండ

**NADDA-DAY:** Today is World Population Day. The day is observed on the 11th of July every year to focus on the challenges and opportunities caused by the rising population. It is a reminder to address population-related concerns and work towards a sustainable future**.** Union Health Minister, Jagat Prakash Nadda today unveiled the Sugam Model initiative for family planning on the occasion of World Population Day in New Delhi. The Sugam Model is designed for Healthy Timing and Spacing of Pregnancies for Wellbeing of Mother and Child. Holding a virtual meeting with health and family welfare departments of various states, Nadda highlighted that today serves as the opportunity to introspect the past, present and the future of family planning in India. He added that the upcoming strategies must be implemented with the data from the National Family Health Survey (NFHS) and keeping special attention on states with high population rates. The Minister also released the new Family Planning - Information, Education, and Communication (FP-IEC) Material.NSD 14

**SC-NEET:** The Supreme Court has adjourned the hearing of NEET UG 2024 case to the 18th of this month. A bench led by Chief Justice of India, D Y Chandrachud granted the adjournment to enable parties to file their responses to affidavits filed by the Centre and the NTA. The Apex Court was scheduled to hear a series of petitions today, concerning the controversial NEET-UG 2024 medical entrance